# Valedictory of Faculty Development Programme On Rural Immersion and Community Engagement

తేది: 07.09.2019

మహాత్మాగాంధి గ్రామీణ విద్యా జాతీయ సంస్థ సహకారంతో ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్ ముగింపు సమావేశం శనివారం ఎమెనో భవనంలో జరిగింది.

ఈ కార్యక్రమానికి డీన్ ఆచార్య జె.సత్యవాణి అధ్యక్షత వహించారు. డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్రీనివాసకుమార్ విశిష్ట అతిథిగా పాల్గొని... గాంధీ గారు దేశానికి పట్టుకొమ్మ పల్లెలు అన్న విషయం గుర్తెరిగి ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధికి తోడ్పడినట్లైతే ఆ గ్రామం, ఆ ప్రాంతం, రాష్ట్రం, దేశం అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ఐదు రోజుల వర్క్‌షాపు ద్వారా వర్క్‌షాప్‌లో పాల్గొని గ్రామ క్షేత్ర పర్యటనకు వెళ్ళిన సభ్యులు అందరూ ఆయా గ్రామాల్లోని సమాచారాన్ని తెలుసుకుని గ్రామాభివృద్ధికి తగిన సలహాలు తమవంతుగా ఇచ్చివుంటారని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలు చైతన్యవంతులై మంచి ఆలోచనతో గ్రామాభివృద్ధికి తమవంతు తోడ్పాటును అందించడానికి ముందుకు వస్తారని అన్నారు.

మహాత్మాగాంధి గ్రామీణ విద్యాజాతీయ సంస్థ సభ్యులు సాయికిరణ్ మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఐదు రోజుల వర్క్‌షాపులో ప్రణాళికాబద్ధంగా ప్రతిరోజూ పాల్గొనడమే కాక రెండు రోజులు గ్రామాల్లో పర్యటించి గ్రామ ప్రజలతో మమేకమై వారి యొక్క గ్రామ సమాచారాన్ని వారి జీవనాధార పరిస్థితులను, సంస్కృతీ సాంప్రదాయాలను తెలుసుకుని ఆధునిక యుగానికి కాలానుగుణంగా మార్పు చెందుతూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి తోడ్పడే విధంగా ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనడం అభినందనీయమన్నారు.

కోఆర్డినేటర్ డా.యశోధ మాట్లాడుతూ... మొదటి రోజు రిసోర్స్ పర్సన్స్ ద్వారా వర్క్‌షాపులో పాల్గొన్న సభ్యులకి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి అవసరమైన అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రెండవ రోజు గ్రామం చరిత్ర గురించి, గ్రామంలో అన్ని అంశలపై అవగాహన కలిగిన వారిని ఎన్నుకోవడం గురించి, అదేవిధంగా గ్రామ ప్రజలతో ఏ విధంగా మమేకం కావాలి అన్న విషయాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మూడు, నాల్గవ రోజుల్లో కనమనపల్లి, మిద్దురు, పాపనూరు గ్రామాలకు క్షేత్రపర్యటన నిమిత్తం వెళ్ళి అక్కడి గ్రామ ప్రజలతో మమేకమై గ్రామ చరిత్రను సేకరించి, గ్రామ స్థితిగతులను తెలుసుకుని ఆయా గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చెందాలంటే ఏయే సమస్యలను అధిగమిస్తూ, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామానికి అవసరమైన అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించుకుంటూ ఆదర్శ గ్రామంగా నిలవడానికి తగిన సూచనలు, సలహాలు సభ్యులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ వర్క్‌షాపులో పాల్గొన్న సభ్యులందరికీ జ్ఞాపికలను, సర్టిఫికేట్లను డీన్ ఆచార్య సత్యవాణి గారు అందజేశారు.

ఈ ఐదు రోజుల వర్క్‌షాప్‌లో ద్రావిడ విశ్వవిద్యాలయ అధ్యాపకులు, ఇతర ప్రాంతాల నుండి విచ్చేసిన అధ్యాపకులతో పాటు గుంటూరు నుండి “సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అకౌంటబిలిటీ అండ్ ట్రాన్స్‌ఫరెన్సీ” ప్రోగ్రామ్ మేనేజర్ కె.ఆశలత, అసిస్టెంట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పి.ఈశ్వర్‌రావు, స్టేట్ రిసోర్స్‌పర్సన్‌లు చంద్రమోహన్, టి.నందినిలు పాల్గొన్నారు.


Five - Day Faculty Development Program
on
Rural Immersion & Community Engagem
by
Dravidian University, Kuppam
In Collaboration
Pandit Madan Mohan Malaviya National Mission on Teachers an
Mahatma Gandhi National council of Rural Education, Hyd
ational Council of Rural Institutes)
rtment of Higher Education
rce Development, Government of India, Hyderabad
- 7th September, 201
Venue : E
Input-A
Prof. G. Lokanadha Reddy
Prof. D. Srinivas Kumar

